**పత్రికా ప్రకటన** తేది.30-06-2017.

## బార్య చావుకు కారణం అయిన నిందితుడికి 10 సం॥ జైలు శిక్ష మరియు రూ. మూడు వేల రూపాయల జరిమానా.

నున్న పోలీస్ స్టేషన్ పరిధిలోని నేతాజి సుబాష్ చంద్రబోస్ నగర్‌కు చెందిన రహీం బేగ్ (30) మరియు నూరున్నీసా (25) లు బార్య భర్తలు. రహీం బేగ్ బార్యపై అనుమానంతో రోజూ ఆమెతో గొడవపడం చేస్తుండేవాడు. ఈ క్రమంలో నూరున్నీసా రోజు తన భర్త వేధిస్తున్నాడనే బాధతో మనస్థాపం చెంది ది.23.09.2012న రాత్రి సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ కేసులో నిందితుడైన రహీం బేగ్‌ను ఈ రోజు అనగా ది30.06.2017న మహిళా సెషన్స్ కోర్టువారు 19 మంది సాక్షులను విచారించిన తరుణంలో నిందితుడుగా తేలడంతో ఇతనికి 10 సం॥ జైలు మరియు రూ. మూడు వేలరూపాయల జరిమానా విధించడం జరిగింది.

విచారణలో ముద్దాయి అయిన రహీం బేగ్ (30) మరియు నూరున్నీసా (25) లు బార్య భర్తలు. వీరికి 2006 సం॥లో వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలు. వీరి మధ్య 2007 సం॥ నుండి రహీం బేగ్ త్రాగుడుకు బానిసై బార్యపై అనుమానంతో రోజు రాత్రి పూట త్రాగివచ్చి బార్యతో గొడవ పడుతుండేవాడు. ఈ క్రమంలో ది.23.09.2012న రాత్రి సమయంలో కూడా నిందితుడు త్రాగి వచ్చి నూరున్నీసాను ఇష్టం వచ్చినట్లు కొట్టి, మానసికంగా వేధించాడు. నూరున్నీసా రోజు తన భర్త వేధిస్తున్నాడనే బాధతో మనస్థాపం చెంది లోనికి వెళ్ళి ఇంటిలో ఉన్న కిరోసిన్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకుంది. మంటలతో కేకలు వేయడంతో చుట్టుప్రక్కల వారు మంటలను ఆర్పి ఆసుపత్రికి పంపించినారు, తరువాత ది.24.09.2012న సాయంత్రం సమయంలో చనిపోయింది. ఈ క్రమంలో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న నున్న పోలీసులు ది.30.09.2012న నిందితుడ్ని అదుపులోనికి తీసుకుని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినారు.

ఈ నేపథ్యంలో బాధితురాలి ఫిర్యాదుపై ఈ రోజున ది.30.06.2017న మహిళా సేషన్స్ కోర్టు వారు 19 మంది సాక్షులను విచారించిన తరుణంలో రహీం బేగ్ (30) నిందితుడుగా తేలడంతో ఇతనికి 10 సం॥ జైలు మరియు రూ. మూడు వేలరూపాయల జరిమానా విధించడం జరిగింది.

-- xx --